అగ్రికల్చరల్ లాండు కాదుకనుక మేము వేయవలసిన పనిలేదన్నారు. అగ్రికల్చరల్ లాండ్ కాకుండావున్న భూమికి యిప్పుడు వేద్దామనుకుంటే మునిసిపాలిటీకి యిచ్చిన హక్కును వెనక్కు లాక్కోడం అవుతుంది. వారికి యిచ్చిన హక్కు లాక్కోడంలేదు. అగ్రికల్చరల్ లాండు కాదని యిదివరకు నిర్ణయించారు. నాన్ అగ్రికల్చరల్ లాండు అయితే దానిమీద వేయడానికి హక్కులేదని కాన్స్టిట్యూషను చెబుతుంటే, వేయడానికి వీలులేదు. హౌసెస్‌కు ఆనుకొనివున్నది కనుక వేస్తామంటే అది మునిసిపాలటీ వేయాలి. ఈ రెండు కాకుండా వుండడానికి వీలులేదని యిందాక మనవిచేస్తే నాన్ అగ్రికల్చరల్ లాండు మీద వేయడానికి వీలుందని యిందాకవారు అన్నారు. ఇది టాక్సా, రెవిన్యూయా అనే తగాదావచ్చింది. నా దానిమీద యిది రెవెన్యూ క్రింద యాక్సెప్ట్ చేస్తామని త్రోసేశారు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఇదివరకే మనవిచేశాను. స్పీకరుగారు చెప్పినట్లు అసెస్మెంటు. టాక్సేషనులలో ఏమి భేదమున్నదో ఎవరైనా క్లారిఫై చేస్తే బాగుండేది. అది ఎవరూచెప్పలేదు ఐటమ్ 45 క్రింద వస్తుందా, 49 క్రింద వస్తుందా, టాక్సేషనా, అసెస్మెంటా అని ఆలోచన చేసినప్పుడు Land Revenue including assessment and collection of revenue, maintenance of land records.

Item 49: Taxes on lands and buildings.

Agricultural lands which are put to non-agricultural use. Title itself is very clear that this is an assessment on the non-agricultural lands. So, it is intra vires according to item 45 read with item 49. That is my submission.

Sri Vavilala Gopalakrishnayya: The point is whether it was utilised for agriculture. If it is used for agriculture, how it is subjected to levy by the Municipality. If it is not agricultural land, naturally it goes as land attached to the building.

Sri N. Ramachandra Reddy: The same land is being put to various uses. Municipality is taxing only on capital value or market value or other value, whereas this Bill is intended to tax on the non-agricultural lands.

MR. SPEAKER: Not only in urban or municipal areas but also in rural areas, is it?

Sri N. Ramachandra Reddy: There is a gradation according to the municipalities etc.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రిగారు అగ్రికల్చరల్ లాండ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్‌కు వాడారని చెబుతున్నారు. వారు క్రొత్తగా యీ పాయింట్ చెప్పారు. అది మేము అస్సిమిలేట్ చేసుకోడం చాల కష్టం అవుతుంది. ఇందాకనుంచీ చెప్పింది మేము ఫాలో అవుతున్నాము కాని యిప్పుడీ క్రొత్త విషయం తెచ్చారు.

The point is whether it was utilised for agriculture. If it is used for agriculture purpose, how is it subjected to levy by the Municipalities. If it is not agricultural land, naturally it goes as land attached to a building.

Sri N. Ramchandra Reddy:—The same land is being put to various uses. Municipality is taxing only on capital value or market value, whereas this Bill is intended to tax on the non-agricultural lands.

Mr. Speaker:—Is it only in urban or municipal areas or is it in rural areas also ?

Sri N. Ramchandra Reddy:—There is a gradation according to the municipalities etc.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు :—ఇది 45 క్రిందకు వస్తుందా; 49 క్రిందకు వస్తుందా ? 'రెడ్ విత్' అంటే కుదరడం లేదు. 49 క్రింద లాండ్ రెవిన్యూ ఇంక్లూడింగ్ అసెస్మెంట్ అని వుంది. 45 క్రింద అయితే యింకొక రకంగా వుంటుంది. 49 క్రింద అయితే యింకొక రూపంలో తీసుకురావలసి వుంటుంది. రెండింటిని క్లబ్ చేస్తామంటే కాన్స్టిట్యూషనులో యింకొక అమెండుమెంటు పెట్టించవలసి వుంటుంది. సందర్భానుసారంగా, సంసార పక్షంగా పోవడానికి కాన్స్టిట్యూషను అడ్డు వస్తోంది. మీరు కొంచెం టైము తీసుకొని అయినా ఆలోచించి రూలింగు యిస్తే బాగుంటుంది. ఇది 45 క్రిందా 49 క్రిందా రావడానికి వీలులేదు. But it is a piece of legislation. It is before us. దీనిక్రిందనైనా తీసుకోండి, రెండింటినీ క్లబ్ చేసి చదవండి అంటే అంత సందర్భశుద్ధి లేదనుకుంటాను. I do not think that this can come either in item 49 or 45 and this must be discussed separately.

Mr. Speaker :—I agree that it is an important point which needs some deep study. I will go through the relevant law on the points and then give my ruling on 27th July 1963 in the morning. In the meanwhile, we are not going to complete the discussion today nor are we going to take vote on this matter. I think we can, therefore, go ahead with discussion on the Bill.

Sri Pillalamarri Venkateswarlu :—We can go ahead with general discussion. There is no difficulty. But any moment Government can drop the Bill if they find it *ultra vires*.

Mr. Speaker :—At a later stage, if they feel so they can do it. Supposing I give my ruling that it is *ultra vires*, then of course, Government will be forced to withdraw the Bill. There is no other alternative. We are not going to cmplete discussion now.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మీరు 27 వ తేదీన రూలింగ్ ఇస్తామన్నారు. arguments strengthen చేసుకునేందుకు material వుంటే చెప్పుకునేందుకు మాకు ఒక అయిదు నిముషాలు టైమ్ ఇచ్చి తరువాత తమరు రూలింగ్ ఇస్తే బాగుంటుంది.

Mr. Speaker:—Yes, I will hear you again.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఏమైనా పాయింట్సు వుంటే చెప్పడానికి మీ ఛాంబర్‌లో అవకాశం ఇవ్వాలి. తాము ఇచ్చే రూలింగ్ historic కాబోతోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తాము study చేసి రూలింగ్ ఇస్తామన్నారు. అగ్రికల్చర్ లాండ్ అవుతుందా, కాదా అనేది reopen చేసి రూలింగ్ ఇచ్చే అవకాశం ఉంది. వెనుక కాళేశ్వరరావు గారు కూడా అట్లా చేసిన సంఘటనలున్నాయి.

Mr. Speaker:—Having once given a ruling I don't think I can do it. I can as well hear you exhaustively even now before I give my ruling; but when once I give my ruling there can be no reconsideration.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందాక డిప్యూటీ స్పీకర్ గారు ఒక రూలింగ్ ఇచ్చారు. మేము ఏమైనా పాయింట్లు చెప్పినపుడు తమరు ఆ రూలింగ్‌ను reconsider చేసినా చేయవచ్చు. ఇదివరకు కాళేశ్వరరావుగారు ఆ విధంగా మార్చిన సంఘటనలున్నాయి. My submission is that you may please consider whether State has got the power to tax the non-agricultural lands also.

Mr. Speaker :—But the Deputy Speaker has already given a ruling on that point.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దాని మీదనే appeal చేస్తున్నానండి.

Mr. Speaker :—There is no question of my going against it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దానికి against గా చెప్పడం కాదు. I am not questioning it. But at the same time I am appealing to you to seriously go through the matter because you have already promised us to go through the whole law; I do not say that the Deputy Speaker's ruling is not correct; whatever it may be, all the implications and complications and all sides of the question have not been gone through. That is why my request to the hon. Speaker is that he may please be kind enough to look into it and it may also be considered.

Mr. Speaker :—All right.

Sri N. Ramachandra Reddy :—What about the amendments that are likely to be moved.

Mr. Speaker :—The members will give notice of the amendments before 12-30 P. M. to-day.

శ్రీ జి. లచ్చన్న :—12 గంటలకు పూర్వం amendments ఇవ్వాలంటే కష్టం, 27 లోపల ఇవ్వడానికి అవకాశం ఇప్పించండి. లేదా, 26 మధ్యాహ్నం లోపుగా అయినాసరే.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అందరు శ్రీశైలం వెడుతున్నారు. 27 న వచ్చి 12 గంటలలోపల ఇస్తాము.

Mr. Speaker :—No, let it be tomorrow.

శ్రీ డి. సీతారామయ్య :—అధ్యక్షా, ఈ శాసన సభముందుకు వచ్చిన Constitutional points పై తాము రూలింగ్ రిజర్వ్ చేశారు కాబట్టి ఆ సమస్య లలోనికి నేను వెళ్లడంలేదు. మనమీందు ఉన్నది ఉన్నట్లుగానే బిల్లును చర్చించడం నా ఉద్దేశం. ప్రజలపై ఇప్పుడే అధికంగా ఉన్న పన్నుల భారం ఈ బిల్లువల్ల మరింత పెరుగుతున్నది.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, there are two types of amendments-one is relating to clause-war amendments; we are not putting such amendments. There are certain amendments for the report itself which must be taken into consideration.

Mr. Speaker :—Have you given notice?

Sri Vavilala Gopalakrishnayya :—Yes, Sir, they are here.

Mr. Speaker :—You are just drafting them?

Sri Vavilala Gopalakrishnayya :—No, Sir, I have sent them to the office and they are already typed.

Mr. Speaker :—Then we will see to it.

శ్రీ డి. సీతారామయ్య:—ఇప్పుడున్న పన్నుల భారాన్నే ప్రజలు భరించ లేకుండా వున్నారు. కేంద్రప్రభుత్వం 800 కోట్ల రూపాయిల పన్నును indirect taxation ద్వారా వేసిన సంగతి మనకు తెలుసు. రాష్ట్రప్రభుత్వం కొన్ని పన్నులను వేసినది. కొన్ని money bills నే ఇపుడు తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలపై పన్నులను వేయడమే ప్రధానంగా పెట్టుకున్నట్లున్నది. ఇది double taxation అవుతుందని మనం గుర్తించవలసి యున్నది. ఇదివరకే మునిసిపాలిటీలలోను, పంచాయతీ బోర్డులలోను property tax, house tax అనే పేరులతో పన్ను వేస్తూనే వున్నారు. మునిసిపాలిటీలు, పంచాయతీబోర్డులు ప్రజలకు కొన్ని సౌకర్యాలు కల్పించారు కాబట్టి proprety tax, house tax వేశారని మంత్రిగారు చెప్పారు. అది బిల్డింగ్ పైన కాని దాని క్రిందనున్న site పైన కాని tax కాదని వాదన తెచ్చారు. అది సరియైనదికాదని నా అభిప్రాయం. మునిసి పాలిటీలు, పంచాయతీ బోర్డులు తాము కల్పించిన సౌకర్యాలకు ప్రత్యేకంగా సెస్సులు విధిస్తున్నారు. Educational cess, drainage cess, water supply cess, lighting cess ఈ విధంగా రకరకాలైన సెస్సులు వేస్తూనే ఉన్నారు. వారు విధిస్తున్న పన్నులలో ఇంటిపన్ను, దానికి సంబంధించిన భూమిపై వున్నదని మనకు అర్థం అవుతుంది. అందువల్ల ఇది double taxation అవుతుంది. ప్రభు త్వానికి అధికారం వున్నది. కాని Distict Municipalities Act ప్రకారం

లోకల్ బోర్డులకు అధికారం ధారాదత్తం చేశారు. ఒకసారి ధారాదత్తం చేసిన తరువాత తిరిగి తీసుకోవడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారం లేదని నా అభిప్రాయం. Unearned incomes పై వేస్తున్నామని మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. Taxation Enquiry Committee వారు సలహా ఇచ్చారు. దానిని అనుసరించే ఈ బిల్లును తెచ్చామని చెప్పారు. 10,15 సంవత్సరాలలో పెరిగిన Unearned income అని అనుకుంటే దానిని మునిసిపాల్టీలు కూడా విడిచిపెట్టినది లేదు. ఏ విధంగా పెరుగుదల వుంటుందో చూచిదానిపై నే rental value, capital value నిర్ణయించి పన్ను వేస్తున్నారు. పట్టాలు transfer అయినపుడు కూడా fees వసూలు చేస్తున్నారు. unearned income గా వున్నదానిపై tax వేయకుండా ఉన్నది. లేదని తెలుస్తుంది. వేస్తున్న tax unearned income పైన కాకుండా చదరపు గజానికి ఇంత అని site పైన బిల్డింగ్ పైన non-agricultural landఅని tax వేయబోతున్నారు.

' Mr. Deputy Speaker in the Chair. '

ఎందుకంటే unearned income మీద పన్ను వేస్తే యీ బిల్లు స్వరూపం వేరు విధముగా వుంటుంది. రేట్ల స్వరూపం వేరు విధముగా ఉంటుంది. Gradation పద్ధతిపైన, లేకుంటే ఇంకొక పద్ధతిపైన ఉండవలసిన అవసరం ఉంటుందని భావిస్తున్నాను. ఉదాహరణకు హైదరాబాదులో సుల్తాన్ బజారులో చదరపు గజానికి unearned income ఎంత ? ఎర్రగడ్డలో చదరపు గజానికి unearned income ఎంత వుంటుంది ? ఎర్రగడ్డ దగ్గర కంటే సుల్తాన్‌బజారు దగ్గర హెచ్చుగా వుంటుంది. ఆ విధముగా unearned income పైన కాకుండా site పైన వేస్తున్నారు. అంతేకాక ఈ బిల్లు చాల unscientific గాను irrational గాను వుందని చెప్పక తప్పదు. ఏదయినా పన్ను వేసేటప్పుడు తక్కువ ఆదాయము వచ్చేవారిని హెచ్చు ఆదాయం వచ్చేవారిని గణనలోకి తీసుకుంటాము. We must take them into account. We must take these factors into account. But the Minister and the Government failed to take these factors into account. Lower income group వారిపైన తక్కువగాను higher income group వారిపైన హెచ్చుగాను పన్ను విధించి ఉండవలసినది. అటువంటిది యేమీ చేయకుండా తెచ్చిపెట్టారు. ఉదాహరణకు విజయవాడ టవునులో ముఖ్యమైన సెంటరులో వున్న ఇంటిపైన ఎంత పన్ను వేస్తున్నారో అదే రేటు విజయవాడ కడపటభాగంలో ఉండే స్థలంపైన యీ బిల్లుద్వారా ఒకేరేటు విధించారు. అది ఎంత అశాస్త్రీయంగా, ఎంత irrational గా ఉందో యోచన చేయవలసినదని తెలియజేస్తున్నాను. దానికి ఒక నివారణ, ఒక remedy కావాలికదా, అది ఏమిటని యోచనచేస్తే rental value పైన, capital value పైన మారిస్తే యిప్పుడు జరిగిన లోట్లు సవరించడానికి అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఒకే రేటు విధించడంవల్ల యిబ్బందులు కలుగుతాయి. Rental value పైన Capital value పైన విధిస్తే చాలా బాగుంటుంది. Rental value, capital value లెక్కలు కట్టడం కష్టమని మంత్రిగారు చెబుతున్నారు. అది కష్టం కాదు.

కాదు. ఇదివరకే. పంచాయితీ బోర్డులు, మున్సిపాలిటీలు లెక్కలువేసి పెట్టారు. దానివల్ల తెలిపోతుంది. Capital value లెక్కలు తయారై ఉన్నాయి. అందువల్ల లెక్కలు తయారుచేయడానికి ఎక్కువ మెషినరీ అవసరంలేదు. అందువల్ల కనీసం యిప్పుడైనా rental value ని ప్రధానంగా basis గా పెట్టుకుని యీ బిల్లు స్వరూపాన్ని మారిస్తే బాగుంటుందని సలహా యిస్తున్నాను. సెలెక్టు కమిటీలో rental value ని ప్రధానంగా పెట్టుకొని బిల్లులో షెడ్యూలు మార్చాలని తెలియజేశాము. కాని ప్రభుత్వం అంగీకరించ లేదు. రేట్లవిషయంలో చూస్తాం. రేట్లు చాలా మితిమీరి వేయబడినట్లు తెలుస్తోంది. 1959 సంవత్సరంలో ఇదేమోస్తరు బిల్లు వచ్చినప్పుడున్న రేటుతో యిప్పుడు వేసిన రేటును పోల్చిచూస్తే దాదాపు నూటికి నూరువంతులు పెరిగిన దని తెలుస్తోంది. అప్పుడు పది నయాపైసలు వేసిన జాగాకు యిప్పుడు 24 నయాపైసలు వేశారంటే ఎంతవరకు పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాక ఆంధ్రప్రాంతంలో ground rent ఉండేది. దానిప్రకారం విధించబడిన పన్ను కంటె 800% వరకు హెచ్చు విధించబడుతోంది. తెలంగాణాలో దారాఖాస్ పన్ను కంటె 1200 రెట్లు విధిస్తున్నారు. ఈ విధముగా హెచ్చు రేట్లద్వారా ప్రజల నెత్తిపైన కొండను మోపుతున్నారు.

(*Srimati Roda Mistry in the Chair*)

1959 సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన బిల్లులో ఉన్న రేట్లకంటె రెండురెట్లు ఎక్కువచేస్తున్నారంటే యీ నాలుగు సంవత్సరాలలో non-agricultural lands యొక్క విలువలు రెండురెట్లు పెరిగాయా అని ప్రశ్నిస్తున్నాను. అట్లా పెరిగితే వేయడానికి అవకాశం ఉంది. పెరగలేదు. అయినప్పటికీ రెండురెట్లు ఎందుకు గాను హెచ్చింపుచేశారని ప్రశ్నిస్తున్నాను? అంతేకాకుండా Taxation Enquiry Committee వారు యిచ్చిన సలహాలను గురించి మంత్రిగారు శల విచ్చారు. వారి సలహాలను అనుసరించారని శలవిచ్చారు. అదేసందర్భంలో వారు మరికొన్ని సలహాలు యిచ్చారు. వాటిని ఎందుకు పాటించలేదు? Non-agricultural land assessment ద్వారా వచ్చిన పైకం నుంచి ఏ లోకల్ బాడీస్ ప్రాంతాలనుంచయితే వసూలు కాబడుతున్నవో అటువంటి వారికి నీకసం 75% యివ్వవచ్చునని సలహాయిస్తే దానిని ఎందుకు త్రోసిపుచ్చారు. బొంబాయి ప్రభుత్వంవారు ఆ విధముగా వసూలుచేసినదానిలో 75% స్థానిక సంస్థలకు కేటాయించారు. వారిని మార్గదర్శకంగా పెట్టుకోవాలని Taxation Enquiry Committee వారు సలహా యిచ్చారు. ఆ సలహాను ఎందుకు పాటించలేదని అడుగుతున్నాను. సెలెక్టు కమిటీలో 25% అయినాసరే వసూలైన మొత్తంలోంచి ఎక్కడనుంచి వసూలవుతున్నదో ఆయా స్థానిక సంస్థలకు యివ్వాలని కోరుతూ సవరణలు పెడితే త్రోసిపారేశారు. Exemptions గురించి ముఖ్యంగా గమనించవలసి ఉన్నది. ఎంతోమంది బీదవారున్నారు. విధవలు, కురూపులు, గ్రుడ్డివారు ఉన్నారు. చిన్న ఇల్లు ఉండి దానిపైన బాడుగే ప్రధాన జీవనోపాధిగా జీవనం

చేస్తున్నారు. దయా దాక్షిణ్యములు లేకుండా వారిపైన పన్ను విధిస్తున్నారు. 150 చదరపు గజాలలో 200 చదరపు గజాలలో పాక వేసుకొనడానికి ఉన్న స్థలాలపైన ఈ బిల్లుద్వారా పన్ను విధిస్తున్నారు. వారు జీవించడానికి కష్టమవుతుంది. ఇప్పటికే ధరలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం విధించిన పరోక్ష పన్నులద్వారా రాష్ట్ర ప్రభుత్వం యిదివరకు విధించిన పన్నులద్వారా వారి బ్రతుకు మహాభారం అయినది. అట్టి బీదవారి ఆదాయంనుంచి కాజేయడం మంచిదికాదు. ఈ బిల్లులో exemptions గురించి ఏమీ చెప్పలేదు. సెలెక్టు కమిటీలో నొక్కిచెప్పాము, 150 చదరపు గజాలున్న స్థలాలపై పన్ను వేయకూడదు, వేస్తే జనసామాన్యానికి భారమవుతుంది, వారిని exempt చేయాలని చెప్పాము. దానికి రూలింగు పార్టీవారు అంగీకరించలేదు. వ్యాపార స్థలాలపైన exemptions కోరాము. 150 చదరపు గజాలలో అంగడి పెట్టుకుంటారు. వసారాలో అంగడి, లోపల వంట, కాపురం చేస్తూ జీవిస్తున్న బీద వ్యాపారస్తులను మినహాయింపు చేయాలంటే మంత్రివర్గం తృణీకరించింది. పరిశ్రమల విషయములో మనము వెనుకబడి వున్నామని అందరికి తెలుసు. పెద్ద పరిశ్రమలు ఒక్క దినములో ఏర్పాటు చేయుట సాధ్యముకాదు. దినదినానికి నిరుద్యోగ సమస్య ఎక్కువయి పోతున్నది. District Employment Offices లోను, State Employment Office లోను వున్న నిరుద్యోగుల సంఖ్యచూస్తే ప్రభుత్వము ఈ సమస్యను పరిష్కరించలేక పోయినదని తెలుతుంది. ఉద్యోగాలులేక జనసామాన్యము బాధపడుతున్నారు. కాబట్టి చిన్న పరిశ్రమలను నెలకొల్పవలసిన బాధ్యతను ప్రభుత్వము గుర్తించవలసిన అవసరము వుంది. ఏదైనా ఒక చిన్న పరిశ్రమను పెట్టుకొని, 10 మంది ఉద్యోగులను employ చేసి వారంతా ఆ పరిశ్రమపైన బ్రతికేదానికి ప్రయత్నము చేస్తూంటే వారు electricity తీసుకొంటున్నారు కాబట్టి వారుకూడ పన్ను చెల్లించాలని చెప్పడము బాధాకరముగా వుంది. 20 వేల జనాభాపైనవున్న ప్రదేశాలలోనే ఈ పన్ను నేయాలని సెలెక్టు కమిటీలో తెలియచేశాము. కాని ప్రభుత్వము అంగీకరించలేదు. రాజీ పద్ధతిలో 15 వేలు, అంతకు తక్కువ జనాభావున్న ప్రదేశాలలో పన్ను విధించము అనే దానిని అంగీకరించారు. 15 వేలకు, 20 వేలకు మధ్య తేడా 5 వేలు మాత్రమే. దానిని ఎందుకు తృణీకరించారో అర్థము కావడములేదు. అందువల్ల ఈ పరిస్థితులను గమనించి సభ్యులు ఇచ్చిన అమెండుమెంట్సును దృష్టిలో పెట్టుకొని, తగు మార్పులు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, ఈ బిల్లు చట్ట సమ్మతమా, కాదా అనేది ఇప్పుడే గంట, గంటన్నరనేపు సభ్యులందరు వారి వారి అభ్యంతరాలు తెలియచేయడము, అధ్యక్షులవారు తమ రూలింగును 27వ తేదిన తెలియ చేస్తామని చెప్పడము జరిగింది. కనుక ఆ విషయము ఎక్కువగా తర్కించక ఏ రూపముగా చూసినా ఇది చట్టసమ్మతమైన బిల్లు కాదని మరొకసారి మనవిచేయదలచుకొన్నాను. ప్రభుత్వానికి డబ్బు కావాలి, కాబట్టి ఏ విధముగా అవకాశము వుంటే ఆ విధముగా డబ్బు రాబట్టుకొందామనే సంకల్పము ప్రభుత్వముయొక్క

ప్రధాన ఆశయముగా కన్పిస్తోంది. Taxation Enquiry Committee సలహా ననుసరించి ఇది తయారు చేశామని ఒక argument చెబుతున్నారు. ఆ కమిటీని ఒక purpose కోసము వేశారు. ఈ పన్ను వేయడము ఎంతవరకు సబబు అనేది వారు తర్కించారా, లేదా అనే ఆ రిపోర్టును పరిశీలించిన పెద్దలకే తెలియాలి. Non-agricultural land పై assessment అనే పేరుతో గ్రామాలలోని ప్రజల యొక్క జీవితము దుర్భరము చేయడానికి దోహదము అవుతుంది కాని మరొకటి కాదు. ప్రతిచోట పంచాయితీ బోర్డులు ఏర్పాటయినవి. వాటన్నింటికి ఆదాయము సంపాదించడానికిగాను ఏ విషయాలపైన tax వేయవచ్చుననే అధికారాలు పంచాయితీలకు. మునిసిపాలిటీలకు ప్రభుత్వము సంక్రమింపచేసి వున్నది. దాని ప్రకారము ప్రతి పంచాయితీబోర్డు ఆయా ప్రాంతాలలోవున్న ఖాళీ స్థలాలపైన అక్కడ ఒక చిన్న కిల్లీకొట్టు పెట్టుకున్నా tax వేసి ఆదాయాన్ని సంపాదించుకొంటున్నది. ఇది double tax కాదని వాదనచేస్తున్నారు. double tax కాదు కదా Treble tax అని చెప్పడానికికూడ అవకాశమువుంది. Licence tax, Profession tax, Property tax అని ఆయా ప్రాంతాలలోవున్న అవకాశాలను అనుసరించి notify చేసి వసూలు చేసుకొంటున్నారు. ఇది నాల్గవ టాక్సు అవుతుంది. టాక్సు లేకుండా విడిచిపెట్టిన ఆస్థులు ఎక్కడో వున్నవని వాటిపైన ఆదాయము ఎందుకు సంపాదించకూడదనే ఆలోచనపైన ప్రయత్నము చేశామని చెప్పడము ఊహాజనితమే కాని వాస్తవముకాదు. మునిసిపాలిటీలు ఖాళీస్థలాలపైన property tax వేయకుండా విడిచిపెట్టలేదు. విడిచిపెట్టబడలేదు. Schedule Column (1) లో local area with a population of 10,000 and less అని వీరికి for industrial purpose per fasli 2 N. P. per Sq. yard అని అన్నారు అంటే 10 వేల జనాభా కాని, అంతకు తక్కువ జనాభా గాని వున్నచోట ఒక ఆసామి ఒక ఇల్లుకట్టుకొని వుంటే, అది ఒక గ్రామ పంచాయతీ బోర్డులో చేరివున్నట్లయితే ఆ స్థలముపైనమరొక పన్ను వేయడానికి వీలవుతుంది. Rules లో exemption వుండవచ్చు. దయవుడితే exempt చేస్తారు. లేకపోతే అది కూడ కలుపుకొంటారు. Exemption అనేది ఏర్పాటు చేసుకొనడము వల్ల local area with a population of 10,000 and less అంటే less అనేది ఏ ప్రాప్తికో తెలియదు. Industrial purpose అన్నారు. పిండి మరో, rice mill గాని పెట్టుకొంటారు దానికి licence fees, profession tax చెల్లించాలి అవిగాక అదనముగా చదరపు గజానికి 2 న. పై. చెల్లించాలి. ఇది వరకు tax పడివున్న స్థలముపైనే మరల tax వేయడము జరుగుతోంది. Socialistic pattern of Society ని సంకల్పముగా పెట్టుకొన్నారు కాబట్టి ఇది వరకు పన్ను పడినదా, లేదా ఎంత ఆదాయమువస్తోంది అని చూడవలసివుంటుంది. అసలు దీని title Non agricultural Land Assessment Bill. Assessment అనేదే ప్రధానమైన spirit గా వున్నట్లయితే ఇప్పుడు వేయబోయే పన్ను,-ఇప్పుడున్న పరిశ్రమకుగాని, స్థలానికిగాని, దుకాణానికిగాని ఎంత పన్ను వుంది. ఎంత ఆదాయము తెచ్చుకొంటున్నారు. ఎంత మంది బ్రతుకుతున్నారు. ఆదాయము మిగిలినదా లేదా అనేది పరిశీలన చేసి వేసినట్లుగా bill లో కన్పించదు, ఇందులో

assessment అనేది ఏమీలేదు. అవసరాన్నిబట్టి వేసిన పన్నుకాని Assess చేసి వేసిన పన్ను కాదు. Assess అంటే వారు ఒక అర్థము చెప్పవచ్చు. చదరపు గజానికి 2 న. పైసలు లేక 3 న. పై. లెఖ్ఖకట్టే వేస్తున్నాను అని చెప్పవచ్చు. ఒక industry పైన పన్ను వేయదలచు కొన్నవుడు అదనముగా పన్ను వేయడానికి అవకాశము వుందా లేదా అని ఆలోచించేది assessment అవుతుంది కాని మిగిలినది assessment కానేరదు. Legal Complications పరిశీలించుకొని వీలుంటే వేసుకొందామనే దాని కంటె కూడ నైతికముగా ఇది సమంజసముకాదు కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) :— اسپیکر سر - شہر حیدر آباد کے تعلق سے مین کہونگا کہ شہر حیدر آباد میں کارپوریشن ہے - یہاں زرعی زمینات پر جو ٹکس عائد کیا جا رہا ہے وہ کارپوریشن کے حقوق میں ایک طرح کی مداخلت ہے - کارپوریشن کے حقوق میں مداخلت کے سوا کارپوریشن کی آمدنی میں بھی خلل اندازی ہے جس سے کارپوریشن کا نقصان ہوگا - ایسی صورت میں جبکہ یہاں کے شہری مزید ٹکسس کے برداشت کرنے کے قابل نہیں ہیں مزید ٹکسس مختلف ناموں سے عائد کئے جائیں تو نا مناسب ہوگا - خصوص ایسی حالت میں جبکہ شہر حیدر آباد ایک بیروزگاروں کا شہر بن چکا ہے - پرانے شہر میں چھوٹے چھوٹے مکانات ہیں - حالیہ بارش میں ان میں سے جو مکانات گر چکے ہیں ان کے مالکین کو مکان کے گرجانے کی وجہ سے کافی نقصان برداشت کرنا پڑا ہے اب ایسی زمینات پر بھی جن پر یہ مکانات واقع تھے ٹکس عائد کیا جائے تو وہ اس کو برداشت نہیں کر سکیں گے - اس کے علاوہ ایسا بھی ہے کہ بعض زمینات غریب لوگوں کے قبضہ میں ہیں وہ چاہتے ہیں کہ کسی وقت ان کو موقع مل جائے یا ان کی آمدنی میں کچھ اضافہ ہوجائے تو اس زمین پر مکان بنائیں گے کیونکہ فوری تعمیر کی ان میں سکت نہیں ہے دو تین سال کا وقفہ مل جائے تو شائد وہ اس قابل ہوسکیں کہ اپنا مکان بنا لیں - لیکن اس قسم کی زمینات پر بھی ٹکس عائد کردیا جائے تو پھر اس کا نتیجہ یہ ہوگا کہ تھوڑا بہت اثاثہ اس زمین کی شکل میں جو ان کے پاس رہ گیا ہے وہ بھی باقی نہ رہے گا وہ بھی ہاتھ سے نکل جائیگا اور ان ٹکسس کی نذر ہو جائیگا ہوسکتا ہے کہ تعمیر مکان نہ سہی وہ لوگ کوئی اور کام کرنا چاہیں یا صحن چھوڑ دینا چاہیں تو ایسی صورت میں ان پر اس طرح کا بار نہ ڈالا جانا چاہئے - حیدر آباد میں پہلے ہی سے بیروزگاری پھیلی ہوئی ہے ایسی صورت میں مزید ٹکسس کا بار عائد کرنا مناسب نہیں ہے - ایک تو یہ کہ بلدیہ کے حقوق میں مداخلت ہوگی دوسرے یہ کہ عوام کے لئے دہرے ٹکسس برداشت کرنا مشکل ہوگا - اس طرح دو دو ٹکسس دینے کی وجہ سے ایک قسم کا ٹکراؤ پیدا ہوگا اور اس ٹکراؤ کا نتیجہ یہ ہوگا کہ آمدنی متاثر ہوگی -

اس طرح ناقابل برداشت ٹکسس کا بار عائد کئے جانے کے باوجود عالم یہ ہے کہ نہ لائیٹ کا انتظام درست ہے اور نہ ڈرینج و صفائی کا انتظام اچھا ہے ۔ ان حالات کے ہوتے ہوئے ٹکسس میں اضافہ کیا جائے تو مناسب نہ ہوگا ۔ کم از کم اتنی رعایت رکھی جانی چاہئے کہ جس حصہ زمین پر کوئی شخص مکان بنانا چاہتا ہے اس کو اس ٹکس سے مستثنی رکھا جائے تاکہ لوگوں کو مکانات کی تعمیر میں سہولت حاصل ہو اور مکانات کی جو قلت اس وقت ہے وہ دور ہو سکے ۔

اتنا کہتے ہوئے میں ختم کرتا ہوں اور شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے وقت دیا ۔

(شری) یم. رانگوپال ریڈی (میڈارم) :— اڈھیکشا، ایہ بلو ایپڈو راوالسی وندی. دینی چالا آلسیانگا پرویشپیٹارنی نینو ابھپرایپڈوتونانو. آندھرپردیش ایرپڈینا سمیانلو ہیدرابادلو گجم خریدو 7, 8 روپایلو وندی. ایپڈو اڈے بھومی 30, 40 روپایلا وراکو پیریگندی. ایناپا ایدی بیدلکو سمبندھینچینا وشیانم کادو. ایہ ٹاکس وییڈم وللا بیدلکو لابھم کلوگوتوندی. یندوکنٹے بھومولو دھنوانتولا وددنے یکووگا وننایی. وارو آ بھومولا نوندی کوٹلا کوٹلا روپایلنو آرجستونارو. آلانٹپپڈو ایہ بلو بیدلکو ہانی کلوگچیستوندنی چپپی ایہ سمیانلو ویتیریکینچڈم سبابوگا لیدنی نینو انوکونٹونانو. اکا ایدی لیگل گا وننادا لیدا انڈی وےرے وشیانم. ادی کورٹولکو وےلی تیلسوکووچو کانی ایناڈو بیدلا کوراکو یننو اینڈلو کاوالسینوی. یننو اینڈلو مرمتو چیوالسینوی وننوی. 14 وےلا روپایلو خرچو ایناپا پرتی منیشکی وونڈاڈانکی ایک شیلٹر دورکوتوندنی پنچوارشا پرنالیکا پوستکنلو تیلپڈینڈی. اینتا پےدا یتتینا بھوننا نیرمانمونو تلپےٹٹینا دانکی ایک ہدو وونڈالی. ایہ بلولو آ دھنوانتولو سمپادیستونا لابھالو کونتا گورنمینٹو تیسوکووالنے اودیشم وندی. ایہ وستووو دھر پےریگینا پربھوتوم دانلو کونتا آدایم رابٹٹوکونے پرایتنم چیوچو. ایکسارا شوگر دھر پےریگینپپڈو پربھوتوم دانپے 5 روپایلو ایکسائز ڈیوٹی پےنچی، آ ڈبوننو وسولو چیسوکونی دانینی تیریگی رائتولا سوکریالکے وینیوگینچینڈی. ایناڈو دینیوللا ہیدرابادلونو، ورنگلونو، نیزاماباڈلونو وچےچے ڈبوننو جنرل فنڈلو کلوپکونڈا پرتیکنگا وونچی اکڈا وونڈے بیدوارکی، لو انکم گروپکو خرچو پےٹٹڈانکی گرانٹو روپنلو ایستے باگونٹوندی. کنوکا ایکڈا وچےچے ٹاکسنو ایکڈی وراکے پریمیتنچیسی بیدوارکی سوکریالو کلوگچیاولنی منوی چیستو، ایپٹیکےوا تےچینا بلونو سمرتھستو سےلوو تیسوکونٹونانو.

(شری) پی. سوبیا :— اڈھیکشا، مونسپل ایریاولو گت پدےنڈلا نوندی چوستونٹے اینڈلا پننو بھارم دادابو رےنڈونرا رےٹلو پےریگیندنی وشیانم اندرکو سپشٹنگا تےلیسینڈے. آ پننو کاپیٹل ویلیو پےنا،

రెంట్స్ పైన వేశారు. ఇప్పుడు ఈ చట్టం ద్వారా ఇంకా పన్ను వేయబోతున్నాము. ఇండ్లకు పన్ను వేస్తూ ఇంటి క్రింద వున్న స్థలానికి పన్ను ఎందుకు వేయకూడదని అడుగుతున్న విషయం సబబుగా కన్పించటం లేదు. ఇదివరకు వేసిన పన్ను, ఇల్లు, స్థలము అన్నీ చూసి మొత్తం కిమ్మతు పైన వేసినది. ఇప్పుడు మళ్లీ క్రింది స్థలం మీద పన్ను వేస్తామని చెప్పటం అన్యాయంగా వుందని మనవి చేస్తున్నాను. అది డబుల్ టాక్స్ వేయటం కాదా అని అడుగుతున్నాను. ఇది ఏవిధంగా న్యాయమో నాకు అర్థం కావటంలేదు. ఇప్పటికే ఇటు స్టేటు గవర్నమెంటు నుండి, అటు సెంట్రల్ గవర్నమెంటు నుండి అనేక రకాల పన్నుల భారం ప్రజల మీద పడుతున్నది. ఇన్ని పన్నుల వల్ల సామాన్య పౌరుని జీవితం 'నానాటికి తీసికట్టు నాగంభొట్లు' అన్న మాదిరిగా వుంది. ఈ పన్ను వేయటం, రేషనల్ గా కాని, సైంటిఫిక్ గా కాని, ప్రొగ్రెసివ్ గా కాని లేదని చెబుతున్నాను. అసలు బేసిక్ ప్రిన్సిపుల్ కు అనుకూలంగా లేదని మనవిచేస్తున్నాను. సుల్తాన్ బజార్ లో వున్న స్థలానికి ఎక్కడో ఎర్రగడ్డలో వున్న స్థలానికి ఒకే రకమైన పన్ను వేయటం ఒకే ఫ్లాట్ రేట్ వేయటం, ఒకే స్లాబ్ రేట్ వేయటం ఎంత వరకు న్యాయమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ పన్ను ధనికులపై పడవలసినంత మోతాదులో పడటంలేదు. ఒక ధనవంతుడు ఒక మేడపై మరో మేడ, దానిపైననే మరో మేడ దానిపై ఇంకొటి ఇలా కడతాడు. కాని అతను ఆ అన్ని మేడలకు పన్ను కట్టడు. బీదవాడు ఎక్కడో 7, 8 సెంట్ల భూమి కొనుక్కొంటే ఆ భూమికి అతను పన్ను కట్టవలసివస్తుంది. అందువల్ల ఈ టాక్సేషన్ ఈక్విటిగా లేదు. గ్రేడెడ్ పద్ధతి మీద లేదు. కేవలం పాపులేషన్ బేస్ గా తీసుకొని పన్ను వేయటం అనేది అన్యాయం. ఇండస్ట్రియల్ పర్పస్ అని చెప్పి పదివేలు అంతకు లోపుకు ఒక నయాపైస వేశారు. చీరాలలో ఒక Rice Mill ఉన్నది అక్కడ జనాభా ఎక్కువ. A..C.C. Cement factory వద్ద జనాభా తక్కువ. కాని అది పెద్ద industry గా ఉన్నప్పటికి అక్కడ జనాభా తక్కువ కాబట్టి వారు తక్కువ ఇచ్చుకొంటారు; చీరాలలో Rice Mill ఉన్నచోట జనాభా ఎక్కువ కాబట్టి వారు ఎక్కువ ఇచ్చుకోవాలి. అదేవిధంగా కర్నూలు జిల్లాలో పాణ్యంవద్ద సిమెంటు నగర్ ఉన్నది. అక్కడ జనాభా తక్కువ. అక్కడ హెచ్చులాభాలు వచ్చినప్పటికినీ, జనాభా తక్కువ కాబట్టి అక్కడ తక్కువ పన్ను వేస్తున్నారు. ఈ విధంగా లాభాలను, అదాయాన్ని బట్టికాక, జనాభానుబట్టి అధికపన్ను వేయడం జరుగుతున్నదంటె, ఈ పన్ను విధానం repressive గా ఉన్నది, progressive గా లేదని చెప్పవలసియుంటుంది. ఆదాయాన్నిబట్టి పన్ను వేయాలి గాని, జనాభానుబట్టి వేసేటటువంటి విధానం న్యాయం కాదు, సక్రమం కాదని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల ఈ చట్టము ఏ దృక్పథంనుంచి చూచినప్పటికీ, సక్రమంగా లేదు; progressive గా లేదు. Principles of taxation కు వ్యతిరేకంగా ఉన్నదని చెపుతున్నాను. పైగా ఇది జనసామాన్యానికి, చాలామందికి తెలియదు. జనసామాన్యానికి తెలిసినట్లయితే, దీనిపైన చాలామంది తమ వ్యతిరేకతను తెలియజేస్తారు. కాని ఈ విషయం ఈ రహస్యం బయటికి ప్రజలదగ్గరకు

పోలేదు. అయ్యా, మీ యింటిపైన పన్ను వేయడం మాత్రమే కాదు. మీరు ఇల్లు కట్టుకొంటె, క్రింది స్థలానికికూడా పన్ను వేస్తున్నారని చెప్పితే, రైతాంగం, ప్రజలు, దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంటారు. కాబట్టి ప్రజలదగ్గరకు ఈ బిల్లు పంపించి, వారి అభిప్రాయాలు మనము తెలుసుకోవాలి. అట్లా కాకుండా, ఈ విధంగా పన్ను వేసినట్లయితే, ప్రజలు మనలను క్షమించరు. ఇప్పుడు ఉన్న పన్నులభారముతోనే బాధపడుతున్నప్పుడు, ఇంకా అదనపు భారము అయితే, వాళ్లు అసలు భరించలేరు; చాలాభారము అవుతుంది. కాబట్టి ప్రభుత్వము పునరాలోచించి ఈ బిల్లును తొందరగా తీసుకురాకుండా, ప్రజలందరి ఇష్టప్రకారం పోవాలి. లేకపోయినట్లయితే దీని వల్ల అనర్థర్థాలకు గురికావలసి యుంటుంది. ప్రజల ఆర్థిక పరిస్థితులు నానాటికి దిగజారిపోతున్నాయని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్):—అధ్యక్షా, Non-agricultural lands పైన పన్ను విధించేటటువంటి ఈబిల్లు select committee కి పోయివచ్చిన తరువాత, ఈ రోజు ఇక్కడ ఈ సమావేశములో దానిని గురించి law implications ఉన్నాయని చాలా తర్జన భర్జనలు జరిగాయి. ఆ Law implications అట్లా ఉంచి, అసలు ఈ బిల్లువల్ల పట్టణ వాసులకు, పట్టణ పంచాయితీలకు ఏమైనా లాభము ఉన్నదా అనే విషయము కూడా మనము ఆలోచించాలి. Select committee లో ఈ విషయం చర్చించ బడింది, ఈ పన్నులు పంచాయతీలకే వదలిపెట్టండి. Revenue Department దీని జోలికి పోవద్దు అని మేము చెప్పాము. కాని ప్రభుత్వము ఇంకొక ఉద్దేశం కలిగి ఉండడంవల్ల, రెవిన్యూపెంచుకోవాలని, మునిసిపాలిటీలకు రెవిన్యూ తగ్గించాలనే ఉద్దేశంతోటి, ఈ taxation తెచ్చిందేమో అనే సందేహము కలుగుతున్నది. అసలు మునిసిపాలిటీ పన్నులే కట్టడం కష్టంగా ఉన్నప్పుడు, ఈ పన్ను ప్రభుత్వము వేసినట్లయితే, ప్రజలు మునిసిపాలిటీకి taxes కట్టడం మానివేయవచ్చు. ఈ రెవిన్యూ taxes కట్టుతాము కదా అని ఆ విధంగా ప్రజలు చేయవచ్చునని అనుకోవడంలో ఏమీ సందేహంలేదు. ఎందుకంటే పట్టణ పరిపాలన ప్రజలచేతులలో ఉన్నది కాబట్టి, land revenue కడుతున్నామని మునిసిపాలిటి వేసే taxes తగ్గించుకోవడమో లేక కట్టక పోవడమో జరుగుతుంది. కాబట్టి దయచేసి ప్రభుత్వము ఈ బిల్లును ఉపసంహరించుకొంటె బాగుంటుంది. తరువాత దీనికి సంబంధించి, కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పదలచు కొన్నాను. కొన్ని ఇళ్లలో ముందర దుకాణాలు, shops పెట్టుకొని, వెనుకవైపు నివసిస్తూ ఉండేటటువంటి వారి విషయంలో taxes ఏ విధంగా వేయాలో select committee లో చెప్పాము. కాని ఈ Select committee report లో ఆ విషయం గురించి ఏమీ consider చేసినట్లు కన్పడడం లేదు. ఇళ్లలో shops పెట్టుకొని నివసిస్తు ఉన్నటువంటి వారి విషయంలో కొంత concession చూపిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తరువాత పల్లెటూళ్లలో గాని, పట్టణాలలోగాని, చిన్నచిన్న plots లో పొలాల్లో యానాదిలు, హరిజనులు చిన్నచిన్న గుడిసెలు వేసుకొని నివసిస్తూ ఉంటారు

కనీసం అటువంటి వాళ్లకు కొంత exemption ఇవ్వాలి. వారికి ఇళ్లే ఉండవు. అసలు గుడిసెలు వేసుకోడానికి కూడా వారికి అవకాశం ఉండదు. అటువంటి వారికి exemption ఇవ్వాలి. కాబట్టి వారి విషయం పునరాలోచన చేయాలని కోరుతున్నాను. తరువాత ఈ బిల్లు ద్వారా కొంత ఆదాయం వస్తుందని ప్రభుత్వము అనుకొంటున్నారు. మరి ఆ ఆదాయాన్ని పట్టణాల development కు ఖర్చు పెట్టకపోయినట్లయితే, ఆ ఆదాయము ఎక్కడకు పోతోందో తెలియదు. Municipalities గనుక development కొరకు డబ్బు అడిగితే ఇవ్వడంలేదు. మునిసిపాలిటీకి వచ్చేటటువంటి ఆదాయాన్ని ప్రభుత్వము దీని ద్వారా గుంజుకొంటున్నది. కాబట్టి దీనిలో కొంత percentage మునిసిపాలిటీలకు ఇస్తామన్నట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తరువాత commercial taxes 1 పైసా నుంచి, 4 పైసలవరకు వేశారు. అది చాలా ఎక్కువ అనిపిస్తున్నది. పల్లెటూళ్లలో 1 పైస వేయడం, పెద్ద పట్టణాలకు వచ్చేటప్పుటికి, 4 పైసలు అయింది. అరపైసానుంచి 3 పైసలు ఉంచినట్లయితే బాగుండేది. దీని విషయం మేము select committee లో చర్చలు జరిపాము. కాని అది 4 పైసలవరకు, చాలావరకు, పోయింది. తరువాత యిళ్ల పన్నుల విషయంలో, 500 నుంచి 2 లక్షల జనాభాకు ఒకపైసా వేశారు. తరువాత 2 లక్షలకు పైనవున్న జనాభా పట్టణాలకు కూడా ఒకేపైసా వేశారు. దీనిలోకూడా మార్పు వుండవలసిందన్నమాట. ఒకపైసాను పెంచడానికి యిష్టములేదు. అయిదు లక్షలనుంచి రెండు లక్షలవరకు వున్నదానిని తగ్గించడానికి అంతకంటె యిష్టంలేదు. ప్రభుత్వము బహుశః దీనిని గమనించి వుంటుంది. దీనిలో కూడా మార్పు తీసుకురావలసి యున్నది, దీనివల్ల కొంత సౌకర్యము వుంటుందని మనవి చేస్తున్నాను. తరువాత పట్టణాలలో యిళ్లు కట్టుకొన్న స్థలముమీద కూడా పన్ను వేశారు. plinth area మీద కూడా ఈ పన్ను వున్నది. కొంతమంది సభ్యులు plinth area మీద పన్ను లేదనే అభిప్రాయముతో వున్నారు. కాని, యిల్లుకట్టిన స్థలముమీద కూడా ఈ పన్ను వేయబడిందన్నమాట. అచ్చంగా empty ground మీదనే కాదు, ఇంటిచుట్టువున్న భూమిమీదనేకాదు, ఇల్లుకట్టిన స్థలముమీద కూడా ఈ పన్ను వేయబడింది. మునిసిపాలిటీవారు, property tax వేసేటప్పుడు, ఆ మొత్తము యింటి విలువను, ఆ land విలువను కూడా తీసుకొని వేస్తున్నారు. కాబట్టి plinth area మీద ఈ పన్ను వేయడము మానివేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత Educational and Charitable institutions, religious institutions, Central Government lands కు, వీటికి exemptions యిచ్చాము అన్నారు. ఇవిగాక యింకా కొన్ని వున్నాయి. Trusts వున్నాయి. Registered Unions కు వుండే buildings వున్నాయి. Labour Unions కు వుండే buildings వున్నాయి. వాళ్ళు డబ్బు ప్రోగుచేసుకొని కట్టుకొంటారు. అవి profitable buildings కావు. వాటిమీద ఎవరికి లాభమువుండదు. ఇతరులకు వాళ్ళు కిరాయికి యివ్వరు. Union purposes కోసం ఉపయోగించుకొంటారు. అటువంటి buildings కు exemption యిస్తే బాగుంటుదని నేను మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా, ఈ బిల్లులో progressive taxation విధానం లేదు కాబట్టి, దీనిని reconsider చేసి ప్రభుత్వము దీనిని withdraw చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ (రేపల్లె):— Madam, ఈనాడు మనముందు ప్రవేశపెట్టిన బిల్లు ప్రధానంగా Select Committee దశలో ఉన్నప్పుడు కూడా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ముఖ్యమైన మార్పులు ఆమోదించలేదు. ఈ బిల్లు చట్టము అయి ఆచరణలోకివస్తే, ఆంధ్రదేశములో 150 పట్టణాలకు అన్వయిస్తుంది అనేది మనము గమనించవలసి యుంటుంది. అంటే 60, 70 లక్షల ప్రజలు నివసించేటటువంటి ప్రాంతము పైన, పెద్ద సంఖ్యపై భారాన్ని వేయబోతున్నారు. ఇలాంటి ప్రధానమైన బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు, దీనియొక్క effects ఏమిటి, దీనిమంచి చెడ్డలు ఏమిటి అనేదాన్ని గురించి ఒక సమగ్రమైన సమాచారం ఏమీ మాముందు లేదు. Select Committee సభ్యులకేమైనా, బహుశః అటువంటిది యిచ్చారేమో. ఈ House ముందు మాత్రం లేదు. ఈనాడు ఈ చట్టమువల్ల ఎంత ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని ఆశిస్తున్నారు? దీనికి సంబంధించిన వివరాలు ఏమిటి? ఏయే వర్గాలు ఈ చట్టమువల్ల ఏయే విధంగా effect అవుతాయి అనేటటువంటి details మనముందు ఏమీలేవు. గతసంవత్సరం ఈ రోజులలోనే వ్యవసాయ భూములమీద Additional Assessment Act తీసుకువచ్చారు. అనాడు దానిని గురించిన implications, complications, effects ఉన్నవని చెబుతూంటే తరువాత చూద్దామని చట్టాన్ని ప్యాస్ చేశారు. తిరిగి మూడునాలుగు మాసాలు కాకముందే దానిలో ప్రధానమైన సవరణలు ప్రభుత్వం ఆమోదించింది. ఈనాడుకూడా దీనికి సంబంధించి ఉన్న మంచిచెడ్డలు ఏమిటి? ఏరకమైన ఫలితాలు ఏవర్గాల ప్రజలు అనుభవించాలి? ఆదాయం ఏమిటి అనేది పరిశీలన జరపకుండ ఇటువంటి ప్రధానమైన చట్టాన్ని తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల వైశాల్యంచూస్తే, షుమారు 500 చ॥మైళ్ల విస్తీర్ణప్రాంతంమీద ఈ చట్టాన్ని అమలుజరుపబోతున్నారు; షుమారు 2 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి ఈ చట్టంద్వారా వస్తుందని నావద్ద ఉన్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పటికే మోయలేని పన్నులభారంతో ప్రజలు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. అనేక సందర్భాలలో ప్రభుత్వపక్షానికి సంబంధించిన ముఖ్యులు, పెద్దలు, ప్రజలలో ఈ అసంతృప్తి ఎక్కువ అవుతోందని, దానివల్ల కొన్ని reversals కూడ ప్రభుత్వ పక్షానికి వస్తున్నవని ఆమోదిస్తున్న సంఘటనలు

కూడ చూస్తున్నాము. ఇప్పటికే పన్నులభారంతో నలిగిపోయే ప్రజానీకం, 1/6 వంతు ఉన్న పట్టణప్రజానీకం మీద పన్నులభారం వేయుట సబబేనా అనేది ప్రభుత్వం ఆలోచించాలి. మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లు ఈ భారం పడుతోంది. దీనితో ప్రజానీకం ఇంకా కృంగిపోతుందని, అసంతృప్తి ఇంకా తీవ్రం అవుతుందని గుర్తుచేస్తున్నాను.

రామచంద్రారెడ్డిగారు కాన్‌స్టిట్యూషనల్ పాయింట్సు చెప్పారు. ఈ పన్ను వేయుటకు ముఖ్యమైన కారణం— increment of value of land అన్నారు. పట్టణాలలో వ్యవసాయేతర భూములవిలువ పెరిగిందని, ఈ పెరుగుదలనుంచి ప్రభుత్వానికి రాబడి తెచ్చుకొనుట ప్రభుత్వంయొక్క ప్రధాన లక్ష్యమని మంత్రిగారు చెప్పారు. ఈనాడు వ్యవసాయేతర భూముల మీద, ఏవిధమైన పన్నులేకుండ పట్టణ ప్రజానీకం సుఖముగా ఉన్నదా? అంటే లేదు. 1922 Municipalities Act ప్రకారం non-agricultural lands మీద మ్యునిసిపాలిటీలు పన్నులు వేస్తున్నవి. ఇంకా మ్యునిసిపాలిటీస్‌లో property tax on capital value or rental value అని వేస్తున్నారు. ఆనాటినుంచి ఈ పన్నులు ఏవిధంగా పెరుగుతూ వస్తున్నాయో statistics చూస్తే తెలుస్తుంది. ఇవాళ 13% వరకు పన్నులభారం property tax పేరుతో మ్యునిసిపాలిటీస్ విధిస్తున్నాయి. ఒక ఉదాహరణ చెబుతాను. నా నియోజకవర్గములో రేపల్లె మ్యునిసిపాలిటీ వివరాలు నావద్ద ఉన్నవి. 1955-56 లో రు 35,000 property tax వల్ల ఆనాడు ఆదాయం వచ్చింది. 1956-57 revision జరిగింది. ఆ స్థిపన్ను రు. 69,000లకు పెరిగింది. 1960-61 లో రు. 87,000 లకు పెరిగింది. 62-63 లో రు. 1,17,000 లకు పెరిగింది. అంటే రు. 35,000 ల నుంచిరు. 1,17,000 లకు అనగా 3½ రెట్లు ఆదాయం 8,10 సంవత్సరాల కాలములో property tax ద్వారా పెంచుకున్నారు. property tax అంటే ఒక్క buildings మీద వేసేదేకాదు; భూమి మీదకూడ వేస్తారు. Vacant grounds మీద పన్నుకూడ 3½ రెట్లు పెరిగింది. అయితే ప్రజలకు అనేకసౌకర్యాలు కలుగజేస్తున్నామంటారు. వాటికి ప్రత్యేకంగా Library cess, Education cess, Water cess, Drainage cess, మొదలైనవి వేస్తున్నారు. భూమివిలువ పెరుగుతూంటే దానినిబట్టి పన్ను భారం కూడ పెరుగుతుందనేది అనుభవంలో చూస్తున్నాము. ఇందాక రాంగోపాల్ రెడ్డిగారు చెబుతూ ఆదాయాలు పెరుగుతున్నాయి, రు. 7 ల నుంచి రు. 90 లకు పెరిగాయి అన్నారు. నిజమే. దానితోబాటు మ్యునిసిపాలిటీలలో property tax, ఇతర పన్నులు, సెస్సులు కూడ పెరుగుతున్నవి. మంత్రిగారు చెబుతూ Taxation Enquiry Commission చెప్పింది, అందువల్ల ఈ రకమైన పన్ను విధిస్తున్నామని చెప్పారు. అయితే ఆ కమీషన్ చేసిన రికమండేషన్సు వేదాతురాలనుకుంటే వారు ఇంకాచెప్పారు. 'Use and value' దృష్టిలో పెట్టుకొని ఈ assessment ఉండాలి, ఆ దృష్టితో వ్యవసాయేతర భూములమీద పన్ను విధించాలి అన్నారు. కాని 'Use and value' ను దృష్టిలోపెట్టుకొని ఈ పన్ను విధిస్తున్నారా? అంటే లేదు. ఈ విధంగా అశాస్త్రీయంగా, హేతురహితంగా ఈ పన్ను విధిస్తున్నారని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం వ్యవసాయేతర భూములపైన పన్ను విధించే మరొక బిల్లు తీసుకువచ్చింది. దానిని సెలెక్టు కమిటీవారు చర్చించిన తరువాత ఒక స్వరూపముతో మన ముందుకు వచ్చారు. సెలెక్టు కమిటీలో ప్రతిపక్ష సభ్యులు అనేక సవరణలు ప్రతిపాదించినప్పటికీ ఒక్క ప్రధానాంశముకూడ అంగీకరించనట్లు ఈ రిపోర్టువల్ల తెలుస్తోంది. ఈ ఒక్క బిల్లేకాదు. ఈ సెషన్‌లో రేపో, మాపో, జనరల్ సేల్సుటాక్స్ బిల్లు మరొకటి వస్తోంది. దీని తరువాత motor spirit పైన పన్ను విధిస్తూ బిల్లు వస్తోంది. ఈ సెషన్‌లో పన్నులకు సంబంధించి ఈ మూడు బిల్లు వస్తున్నవి. కనుక ప్రభుత్వం తమ ఆదాయం హెచ్చు చేసుకునే ఉద్దేశంతో ఈ సెషన్ పిలిచినారు గనుక దీనిని పన్నుల సెషన్ అని పిలవటానికి నేను వెనుకాడటం లేదు. 9 మాసాలక్రిందట ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుటకు రైతాంగంపైన నూటికి నూరుపాళ్లు పన్ను హెచ్చిస్తూ బిల్లు తెచ్చారు. దానికి వ్యతిరేకంగా ప్రజానీకం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పార్టీలకు సంబంధించిన వారు ఐక్యకంఠంతో ఎలుగెత్తి చాటినప్పటికి ప్రదర్శనలద్వారా, ఊరేగింపుల ద్వారా, తాలూకా కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో ఇక్కడ శాసనసభలో—అసంతృప్తి తెలిపినా, ప్రభుత్వం తమ సంఖ్య బలంతో చట్టాన్ని ప్యాస్ చేసింది. ఆ చట్టంద్వారా రైతాంగంపై మోపబడిన రు. 10, 12, కోట్లరూపాయల పన్ను గోళ్లూడగొట్టి వసూలుచేస్తున్నారనే విషయం కళ్లారాచూస్తున్నాము. అక్కడ కేంద్రంలో మొరార్జీ దేశాయిగారు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను దాదాపు రు.375 కోట్లపన్ను విధిస్తూ బడ్జెటుపెట్టారు. దాని ఫలితంగా నిత్యజీవితావసర వస్తువులు-కిరోసిన్ టీ, కాఫీ, గుడ్డలు, సబ్బులు, పొగాకు, సిగరెట్స్—ఇలాంటి వస్తువులపై పన్ను విధించుటవల్ల వస్తువుల యొక్క ధరలు విపరీతంగా పెరిగిన విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. ఈ 1వ జూలై నుంచి కేంద్ర ప్రభుత్వం Compulsory Deposit Scheme తెచ్చి ప్రజల నెత్తిన రుద్దారు. దాని ఫలితంగా ప్రతి రైతు, ప్రతి ఉద్యోగి, వ్యవసాయ కార్మికుడు, గ్రామాలలో ఉండే సెంటుభూమి లేని వారుకూడ ఈ స్కీముక్రింద ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. Electricity Charges 1వ మార్చి నుంచి హెచ్చించారు. గత అసెంబ్లీసెషన్‌లో ప్రభుత్వ పక్షాన ఎ. సి. సుబ్బారెడ్డిగారు చెప్పారు. Electricity charges ప్రతి Horse power కు రు. 40 హెచ్చించ బోతున్నామని రైతాంగానికి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులు ఉపసంహరించుకొని రు. 40 బదులు రు. 25లు ప్రతి H. P. కి విధిస్తున్నామన్నారు. పది పర్సెంట్ కాకుండా, పదిహేను పర్సెంట్ రెమ్యూనరేషన్ వస్తేనే వ్యవసా

యానికి, బావులకు ఎలక్ట్రిసిటీ ఇస్తామని చెబుతున్నారు. ప్రతి హార్స్‌పవర్‌కు 50 రు. లు ఇస్తేనే ఎలక్ట్రిసిటీ ఇస్తామని, లేకపోతే లేదని చెప్పటంచేత, తెలంగాణాలో వ్యవసాయానికి, బావులకు ఎలక్ట్రిసిటీ తీసుకొనే పరిస్థితి లేకుండా పోయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలపై ప్రతి సంవత్సరం అనేక రూపాలలో అదనపు పన్ను విధిస్తూ చట్టాలు చేయటం విచారకరము. రైతాంగంపైన మోయరాని పన్నుల భారాన్ని తగ్గించటానికి బదులు ప్రతి సెషన్‌లో ఏదో ఒక రూపంలో అదనపు పన్నులు విధించంటం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను. మోటార్ వెహికిల్స్‌పై టాక్స్ పెంచారు. మోటార్ ఓనర్స్ 50 న.పై. నుండి 75 న. పై. వరకు వసూలు చేసేటట్లు చార్జీలు పెంచారు. ఇప్పుడు ప్రభుత్వం అనాలోచితంగా యీ బిల్లు తేవటం విచారకరం. దీనికి మేము సవరణలు ఇవ్వటానికి కొంత వ్యవధి ఇవ్వమన్నా ఇవ్వటంలేదు. ఈ బిల్లుపై ప్రజాభిప్రాయం సేకరించకుండా, దీంట్లో ఉన్న సాధకబాధకాలేమిటో మేము ఆలోచించటానికికూడ అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం ఆదరాబాదరాగా యీ వ్యవసాయేతర భూములపై పన్ను విధించే బిల్లు పాస్ చేయించుకోవాలని చూస్తున్నది. ఇదివరకు 1959లో ఇట్లాంటి బిల్లునే ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇప్పుడు అవే అంశాలతో అప్పటికంటె ఇంకా అధికంగా పన్ను విధిస్తూ యీ బిల్లు తీసుకు వచ్చింది. వ్యాపారస్థులాలు. పారిశ్రామిక స్థలాలు — ఈ రెండింటిపైనా ఒకే శిస్తు విధించటం జరుగుతున్నది. ఆదాయాన్నిబట్టి టాక్స్ విధించటానికి బదులు, వ్యాపారస్థులపైన, పారిశ్రామికులపైన ఒకేరేటు విధించటం అంగీకారయోగ్యం కాదని మనవి చేస్తున్నాను. టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీ చేసిన సిఫార్సులను యీ ప్రభుత్వం కాలదన్నింది. ఈ టాక్సేషన్‌వల్ల వచ్చే ఆదాయంలో కొంత భాగం స్థానిక సంస్థలకు ఇవ్వాలని ఆ కమిటీవారు నొక్కి చెప్పారు. బొంబాయి ప్రభుత్వం అది అమలులో పెట్టింది. బొంబాయి ప్రభుత్వంకూడ యీ పన్నుచట్టం తీసుకువచ్చి, ఇందువల్ల వచ్చే ఆదాయంలో నూటికి 75 వంతులు లోకల్ బాడీస్‌కు ఇస్తున్నది. కాని మన ప్రభుత్వం ఆవిధంగా లోకల్ బాడీస్‌కు కొంత ఆదాయం ఇచ్చే విషయం ఆలోచించకుండా, మొత్తం ఆదాయమంతా తన ఖాతాలోనే జమచేసుకోవాలని చూస్తోంది. ఇది సరైందికాదు. తక్కువ ఆదాయం వచ్చేవాటిపై తక్కువ పన్ను, ఎక్కువ ఆదాయం వచ్చేవాటిపై ఎక్కువపన్ను విధించాలిగాని, అందరిపై ఒకే విధంగా పన్ను విధించడం సరైంది కాదు. ఇటీవల బీహార్ ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయేతర భూములపై పన్ను విధించే చట్టంలాంటిది మన ప్రభుత్వం రచించిందా అంటే లేదు. ఈ బిల్లు

వల్ల వచ్చే ఆదాయంలోనుంచి కనీసం 50 పర్సెంట్ అయినా స్థానిక సంస్థలకు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ బిల్లు చాలా లోపభూయిష్టంగాఉంది. సైంటిఫిక్‌గా లేదు. సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ స్థాపించాలనే మన లక్ష్యానికి అనుగుణ్యంగా యీ బిల్లులేదు. ఆ లక్ష్యానికి అనుగుణ్యంగా, యీ బిల్లులో తగు మార్పులు ప్రభుత్వం చేస్తుందని ఆశిస్తూ, యీ బిల్లును ఇంత ఆదరాబాదరగా పాస్ చేయవలసిన అవసరంలేదని చెబుతూ, యీ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకొని, మంచి స్వరూపంలో వచ్చే సెషన్‌లో ఇంకోబిల్లు తీసుకురావాలని కోరుతున్నాను.

BUSINESS OF THE HOUSE

Temporary Chairman :—I have an announcement to make. Members of the Assembly are informed that free arrangements for Transport and Boarding have been arranged for them for their journey to Srisailam today (23rd July 1963) in connection with the Prime Minister's programme. R. T. D. Buses will start from the New M. L. As. Quarters, Hill Fort *via* Old M.L.As. Quarters at 1.30 p. m. this afternoon. All Members are requested to contact the Government Chief Whip for obtaining necessary passes. Now, the House is adjourned until it meets again on the 27th July, 1963 at 8.30 a. m.

(The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 27th July. 1963.)

12-16 p.m.

ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

COPY RIGHT